
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 12, మార్చి 2024 పేజీలు: 04



# వరంగల్ రాజకీయాలు రసవత్తరం





వరంగల్ బ్యూరో (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 11:

**పోరాటాల పురిటిగడ్డ.. ఉద్యమాల** ఖిల్లా వరంగల్. తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన ఈ జిల్లా.. ఉత్తర తెలంగాణకు కేంద్రం. తెలంగాణ అంతా ఓ రాజకీయం నడిస్తే.. వరంగల్‌లో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తాయి. ఇక్కడి రాజకీయాలు ఎప్పుడూ రసవత్తరమే. తెలంగాణలో రెండో అతిపెద్ద నగరంగా, కాకతీయుల రాజధానిగా చారిత్రక వైభవం వరంగల్ సొంతం. దేశానికి ప్రధానిని అందించిన గడ్డగా.. చివరికి ఆయననే ఓడించిన చరిత్ర ఓరుగల్లుకే చెల్లింది. విస్తారమైన అటవీ ప్రాంతం, సింగరేణి గనులు, గోదావరి గలలు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేకం.

**వరంగల్ ఎంపీ (లోక్‌సభ) ఎన్నికలు 2024..**

**పెండ్యాల రాఘవరావు అరుదైన రికార్డ్ :**

ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన వరంగల్ 1952లో ఆవిర్భవించింది. తొలినాళ్లలో కాంగ్రెస్, కమ్యూనిస్టులకు కంచుకోటగా వున్న వరంగల్.. టీడీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీ చేతుల్లోకి వెళ్లింది. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు పెట్టని కోటగా వుంది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ 8 సార్లు, టీడీపీ 5 సార్లు, బీఆర్ఎస్ 3 సార్లు, ఇతరులు రెండు సార్లు గెలిచారు. 1952లో కమ్యూనిస్ట్ నేత పెండ్యాల రాఘవరావు వరంగల్ లోక్‌సభ స్థానంతో పాటు హన్మకొండ, వర్ధన్నపేట అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేసి మూడు చోట్ల విజయం సాధించి అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. జైలు నుంచే నామినేషన్ వేసిన రాఘవరావు ఘన విజయం అందుకున్నారు. మిగతా 2లో..






# వనపర్తిలో శ(సే)వ రాజకీయం..

- శవాల మీద వాలి ఫోటోలకు ఫోజులు ఇస్తున్న నాయకులు..
- పార్టీలకతీతంగా అందరిదీ అదే తోవ.
- నాయకుల తీరును చీదరించుకుంటున్న బాధితులు, ప్రజలు..

2



# పేదల బియ్యం దళారుల భోజ్యం

**లబ్ధిదారుల వద్ద బియ్యాన్ని విచ్చలవిడిగా కొనుగోళ్ళు చేస్తున్న డీలర్లు**

- పేదలకు బియ్యం ఇచ్చుడు కంటే.. కొనుడే ఎక్కువ..?
- రూ.10 నుండి రూ.15 వరకు లబ్ధిదారులకు ఇస్తున్న వైనం..
- అచ్చంపేట నడిబొడ్డున రేషన్ షాపుల్లో జరుగుతున్న తతంగం..
- డీలర్ల ముసుగులో జోరుగా వ్యాపారాలు..
- క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువు..




ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ మార్చి 11:

తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద వాడికి ప్రభుత్వం కడుపునిండా అన్నం పెట్టాలని సదుద్దేశంతో ప్రజా పంపిణీ రేషన్ బియ్యం సరఫరా చేస్తూ ప్రతినెల రేషన్ దుకాణాల ద్వారా సంబంధిత డీలర్లతో పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా ఇదే అదులుగా చేసుకున్న రేషన్ డీలర్లు లబ్ధిదారుల దగ్గర బియ్యం ఇవ్వకుండా కొంతమందికి అక్కడక్కడ కిలోకు రూ.10 నుండి రూ. 15 వరకు డబ్బులు ఇచ్చి బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారనీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణం నడిబొడ్డులో ఉట్ల మిగతా 2లో..



# వరంగల్ రాజకీయాలు రసవత్తరం

(మొదటిపేజీ తరువాయి..)

వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి, పరకాల, వర్ధన్నపేట, వరంగల్ వెస్ట్, వరంగల్ ఈస్ట్, భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. వీటిలో స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట స్థానాలు ఎస్సీ రిజర్వ్‌డ్. 2019 నాటికి వరంగల్ పార్లమెంట్ పరిధిలోని మొత్తం ఓటర్ల సంఖ్య 16,53,474 మంది. భూపాలపల్లి నియోజకవర్గం ఏ పార్టీ వైపు వుంటే .. ఆ పార్టీ అభ్యర్థి వరంగల్ సీటును సొంతం చేసుకుంటూ వస్తున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో సింగరేణి కార్మికుల కారణంగా వీరు అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేస్తున్నారు.

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ ఆరు చోట్ల గెలవగా.. బీఆర్ఎస్ ఒక స్థానంతో సరిపెట్టుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పసునూరి దయాకర్‌కు 6,12,498 ఓట్లు.. కాంగ్రెస్ అభ్యర్థి దొమ్మటి సాంబయ్యకు 2,62,200 ఓట్లు పోలయ్యాయి. మొత్తం బీఆర్ఎస్ 3,50,298 ఓట్ల భారీ మెజారిటీతో వరంగల్‌ను కైవసం చేసుకుంది.

**వరంగల్ ఎంపీ (పార్లమెంట్) ఎన్నికలు 2024.. బీఆర్ఎస్ కంచుకోట బద్దలవుతుందా:**

రాష్ట్రంలో అధికారాన్ని సొంతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని భావిస్తోంది. వరంగల్ లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ గెలిచి 15 ఏళ్లు గడుస్తోంది. 2009లో చివరిసారిగా హస్తం పార్టీ ఇక్కడ విజయం సాధించింది. ప్రస్తుతం నియోజకవర్గంలో పార్టీ బలంగా వుండటంతో వరంగల్ ఎంపీ టికెట్ కోసం ఆశావహుల సంఖ్య భారీగా వుంది. ఈ టికెట్ కోసం దాదాపు 50 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎన్ఆర్ఐ నేత, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అమెరికా విభాగం అధ్యక్షుడు చింతా ప్రవీణ్ రేసులో ముందంజలో వున్నారు. ఆయనతో పాటు మల్లు రవి, సిరిసిల్ల రాజయ్య, దొమ్మటి సాంబయ్యలు కూడా ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నారు.

బీఆర్ఎస్ విషయానికి వస్తే.. కంచుకోటను కోల్పోకూడదన్న ఉద్దేశంతో కేసీఆర్ పావులు కదుపుతున్నారు. సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ మరోసారి బరిలో దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. కానీ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, కడియం శ్రీహరి కుమార్తె కావ్య, పలువురు ఉద్యమకారులు వరంగల్ టికెట్ ఆశిస్తున్నారు. బీజేపీ కూడా వరంగల్‌పై కన్నేసింది. మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మాజీ డీజీపీ కృష్ణ ప్రసాద్, చింతా సాంబమూర్తి తదితరులు టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ కూడా వరంగల్ టికెట్ ఇస్తే బీజేపీలో చేరేందుకు సిద్ధంగా వున్నారు. మరోవైపు.. పొత్తులో భాగంగా వరంగల్ ఎంపీ టికెట్ తమకు కేటాయించాలని సీపీఐ కోరుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కమ్యూనిస్టులు బలంగానే వున్నారు. సీనియర్ జర్నలిస్ట్ బీఆర్ లెనిన్‌కు టికెట్ కేటాయించాలనే డిమాండ్ వినిపిస్తోంది. పాత్రికేయుడు కావడంతో అన్ని పార్టీలతో మంచి సంబంధాలే వున్నాయి.

# పేదల బియ్యం.. దళారుల భోజ్యం

(మొదటిపేజీ తరువాయి..)

కోనేరు సమీపంలో గల రేషన్ షాప్ నెంబర్ 4 లో ఓ మహిళ దగ్గర కిలోకు రూ.11 విక్రయించి నేటి ఫోకస్ న్యూస్ కు పట్టు పడడం జరిగింది.

**రేషన్ డీలర్ల ముసుగులో జోరుగా బియ్యం వ్యాపారం..**

పేదలకు ఇస్తున్న రేషన్ బియ్యం సంబంధిత డీలర్లు వ్యాపారం చేస్తూ అనతి కాలంలోనే ఎదగాలని దుర్మార్గపు ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారని కొంతమంది లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. రేషన్ బియ్యం తినడు కంటే బ్లాక్ మార్కెట్లోకి క్షేత్రస్థాయిలో వెళ్తున్నాయని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఉచిత బియ్యం బాగుండవు అంటూ లబ్ధిదారులకు మాయమాటలు చెబుతూ వచ్చిన బియ్యం లబ్ధిదారులకు ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా డీలర్ షాపులను కొనసాగిస్తూ వస్తుండడంపై కొంతమంది డీలర్లు పెడచెవిన పెడుతూ బియ్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. ప్రతినెల లబ్ధిదారుల నుండి కొనుగోలు చేస్తున్న డీలర్లు అనతి కాలంలోనే వేలకు వేలు రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని క్షేత్రస్థాయిలో ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**రేషన్ షాపులపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువు..**

జిల్లా వ్యాప్తంగా సంబంధిత విజిలెన్స్ అధికారులు రేషన్ షాపులపై నిఘా ఏర్పాట్లు చేయకపోవడంతో తమ ఇష్టానుసారంగా పేదోడి బియ్యం దోచుకుంటూ రాజమేలుతున్నారని ఆయా మండలాల, గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రేషన్ బియ్యం నేరుగా డీలర్ కొనుగోలు చేస్తున్న విషయంపై అచ్చంపేట ఎన్ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ అధికారి రవి కుమార్ ను నేటి ఫోకస్ న్యూస్ సోమవారం వివరణ కోరగా.... మా దృష్టికి అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నారని తెలిస్తే ఎంతటి వారైనా శిక్ష అర్హులవుతారని తెలిపారు. ఇట్టి విషయం పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి అవినీతికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వనపర్తిలో శ(సే)వ రాజకీయం

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)

వనపర్తి నియోజకవర్గంలో సే(శ)వ పేరుతో కొత్త రాజకీయ ట్రెండ్ కొనసాగుతోంది. రాజకీయాల్లోకి కొత్తగా వచ్చేవారితో పాటుగా మునుపటి నుంచి రాజకీయాలు చేస్తున్న నాయకులు సైతం రాజకీయాల్లో సిద్ధాంతాలకు అనుగుణంగా మసలేవారు కూడా ప్రతి ఒక్కరూ తమ రాజకీయ భవిష్యత్తుకు శవ రాజకీయాలను వేదికగా చేసుకుంటున్నారు. ఎక్కడైనా నియోజకవర్గంలో, మండల కేంద్రం, పట్టణం, పల్లెల్లో అనారోగ్యం వయోభారం దీర్ఘకాలిక వ్యాధులు ప్రమాదవశాత్తు హఠాన్మరణం ఇలా ఏ తీరుగా ఎక్కడ ఎవరు చనిపోయినా శవ రాజకీయాలే లక్ష్యంగా రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా పోటీ పడుతూ వెయ్యి రూపాయలు మొదలుకొని పది వేల లోపు వరకు చనిపోయిన వ్యక్తి స్థాయిని బట్టి ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఆర్థిక సాయం అందిస్తూనే ఇంటి పెద్దను కుటుంబంలో కీలక వ్యక్తి చనిపోయి పుట్టెడు దుఃఖంలో కుటుంబ సభ్యులు ఉంటే ఫలానా రాజకీయ నాయకుడు వచ్చాడు అంటూ చోటామోటా నాయకులు హడావిడి సృష్టిస్తుండడంతో బాధాతప్త హృదయంతో మునిగిపోయిన కుటుంబ సభ్యులను బంధుమిత్రులను ఇదేం ఖ రా బాబు అంటూ విసుగు తెప్పిస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కొన్నిచోట్ల ఆర్థిక సాయం ఇచ్చింది మూరెడయితే సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేసుకుంటుండడంతో దుఃఖసాగరంలో ఉన్న కుటుంబ సభ్యులను ఈ సంఘటనలు అవమానకరంగా వేధిస్తున్నాయి. మరికొన్ని చోట్ల ఇలాంటి అత్యుత్సాహ శవ రాజకీయాల వల్ల కుటుంబ సభ్యులు అవమానాలతో పాటు మరింత కృంగిపోతున్నారు. సహాయం అందించే గుణం ఉంటే కుడి చేతితో ఇచ్చింది ఎడమ చేతికి తెలియొద్దంటారు.. ఆ తరహాలో సహాయం అందించే రాజకీయ నాయకులు చూద్దామన్నా పెద్దగా కనిపించడం లేదని పలువురు అక్కడక్కడ ప్రధాన కూడళ్లలో చర్చించుకుంటూ ఉండడం గమనార్హం.

# రాష్ట్ర సీనియర్ మహిళల హాకీ జట్టుకు వనపర్తి క్రీడాకారిణిల ఎంపిక

- రాష్ట్ర హాకీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి బి.కుమార్

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)




ఈనెల 13 నుండి 23 వరకు మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించే జాతీయ మహిళల హాకీ క్రీడలకు తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళల జట్టుకు వనపర్తి జిల్లా హాకీ క్రీడాకారిణి లు ఈశ్వరమ్మ ,అఖిల ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి బి. కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన క్రీడాకారిణిలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి తెలంగాణ హాకీ రాష్ట్ర అధ్యక్షులు హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ తెలంగాణ హాకీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి ఆర్ భీమ్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై ఎంపికైన క్రీడాకారిణిలను అభినందించారు. అనంతరం కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. వారం రోజులు నిర్వహించినటువంటి కోచింగ్ క్యాంపు క్రీడాకారులకు ట్రాక్ షూస్ కి అయ్యే ఖర్చును హెూప్ ఫౌండేషన్ ద్వారా అందించామని, అలాగే ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి టోర్నమెంట్స్ నిర్వహణకు ఆరు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతోపాటు జాతీయస్థాయిలో పాల్గొని క్రీడాకారులకు ట్రాక్ సూట్ ల ఖర్చును హెూప్ ఫౌండేషన్ ద్వారా అందిస్తామని వారు తెలిపారు. భవిష్యత్తులో జాతీయస్థాయి టోర్నమెంట్‌ని తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించడానికి సన్నాహాలు చేయాలని రాష్ట్ర కమిటీకి సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమ్ సింగ్ మాట్లాడుతూ జాతీయ మిగతా విభాగాల జాతీయ క్రీడల షెడ్యూలు విడుదలైందని రాష్ట్రంలోని అన్ని జిల్లాల హాకీ క్రీడాకారులు నిత్య సాధన చేస్తూ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని వారు కోరారు. అనంతరం తెలంగాణ సీనియర్ మహిళల జాతీయ హాకీ జట్టుకు ట్రాక్ షూట్స్ అందివ్వడం జరిగింది. జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాకీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోటూరి శ్రీనివాస్ గౌడ్, ట్రెజరర్ కళ్యాణి, రంగారెడ్డి జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి భాస్కర్ రెడ్డి ,కరీంనగర్ జిల్లా కార్యదర్శి సురేందర్ సింగ్, వనపర్తి జిల్లా ట్రెజరర్ నిరంజన్ గౌడ్, కోచ్ మేనేజర్లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# పార్లమెంటుకు ప్రవీణుడు!

**బిఆర్ఎస్ బీఎస్పీ పొత్తుకు బీఎస్పీ అధినేత్రి మాయావతి గ్రీన్ సిగ్నల్!**

(నేటి ఫోకస్‌న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్)-మార్చ్ 11:

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ముందు కొత్త రాజకీయ పొత్తు ఖరారైంది. బిఆర్ఎస్. పార్టీతో పొత్తుకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి అంగీకారం తెలిపారు. ఈ మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోషల్ మీడియా వేదికగా ట్విట్టర్ వేదికగా ట్వీట్ చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నుండి ప్రవీనుడినీ పార్లమెంటుకు పంపేందుకు బహుజన మేధావులు రంగం సిద్ధం చేసినట్లు విశ్వాసనీయ సమాచారం ఎలాగైనా ఈసారి విజయం దిశగా బిఆర్ఎస్ .బీఎస్పీ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది బిఆర్ఎస్ క్యాడర్ 100% బీఎస్పీ కి సపోర్ట్ చేస్తే ప్రవీణుడు పార్లమెంటుకు పోతాడని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రాజబాబుని సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

నాచారం డివిజన్‌కి చెందిన తిప్పరి రాజబాబు మున్నూరు కాపు సంఘం నాచారం డివిజన్ నూతన అధ్యక్షుడిగా ఉపాధ్యక్షులుగా తోట ప్రభావతి ఎన్నికైన సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువా పాటు పూలమాలవేసి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ బిఆర్ఎస్ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు విట్టల్ యాదవ్ మరియు నాయకులు వేముల మారయ్య అశ్వద్ధామ రెడ్డి పాల్గొన్నారు.



## ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం - డా.కోట రాంబాబు

ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే 6 హామీలను అమలుపరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..... సభ లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించనున్న మరొక హామీ ఇందిరమ్మ ఇల్లు పథకం....



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర మార్చి 11: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది అని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు అన్నారు. ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఆరు హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నారు అని అన్నారు. ప్రకటించిన 6 హామీలలో ఇప్పటికే మూడు హామీలను అమలు పరచగా మణుగూరు సభలో నాల్గోవ హామీని అనగా "ఇందిరమ్మ ఇల్లు" పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఇంకా మిగిలిన రెండు హామీలను కూడా అతి త్వరలోనే అమలు పరచే దిశగా జరగబోయే కేబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకోనుంది అని తెలిపారు. ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పుతో ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చులన్నీ తగ్గించుకొని ప్రకటించిన ఆరు హామీలు నెరవేరేలా ప్రజలకు పథకాలను అందిస్తున్నందుకు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు అని అన్నారు. సోమవారం మణుగూరు లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకాన్ని అధికారులు పటిష్టంగా అమలు చేయాలి



### పర్యవేక్షణ చేస్తున్న చిన్నబీరవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మాగి ముఖేష్ బోనకల్లు మార్చి 11: బోనకల్ మండల పరిధిలో గల చిన్నబీరవల్లి గ్రామపంచాయతీ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకంలో భాగంగా ఈరోజు జీరో బిల్లును విద్యుత్ శాఖ అమలులో భాగంగా అన్ని గృహాలను సందర్శించి జీరో బిల్లులను ఇష్యూ చేయడం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం పేద మధ్యతరగతి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామ కాంగ్రెస్ కమిటీ అభిప్రాయపడింది ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగపరచు కోవాలి. ఈ కార్యక్రమంలో విద్యుత్ జేఎల్ఎం రాజరత్నం, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గత్తము. బాలరాజు,గౌరవ సలహాదారుడు చంద్ర వెంకట్రావు, కార్యదర్శి భూషి శివాజీ, సభ్యులు, కోటపర్తి సతీష్, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గత్త0.పున్నారావు, గుజ్జు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మన్ననూర్ తండా నాయక్‌గా రామావత్ రామారావు





- కారో భారీ మూడవ శంకర్
- డావో రామావత్ హాతిరామ్
- గేరియా రామావత్ తిరుపతి

అచ్చంపేట నియోజకవర్గం నీటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 11 : నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని మననూర్ తాండాలో ఉన్న బంజారా గిరిజనులందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని తండా పెద్దమనిషిగా నాయక్ గా రామావత్ రామారావును ఎన్నుకున్నారు ఇది వారి పూర్వీకుల నుండి వంశపర్యపర్యంగా వస్తున్న తండ పెద్దమనిషి అనే పదవిని తండా పెద్దమనుషులు అందరూ కలిసి రామారావును అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగినది. అదేవిధంగా బంజారా జాతిలో ఉన్నటువంటి తండాల్లో పెద్దమనుషుల పదవిలను వారి వారి వంశపర్యపరంగా నియమిస్తూ ఉంటారు అదేవిధంగా కారోభారీగా మూడవత్ శంకరును, డావో గా రామావత్ హాతిరామును, హోలీ పండుగ పెద్దమనిషి గేరియాగా రామావత్ తిరుపతిని తండా పెద్దమనుషులు ఎన్నుకొని వారికి పాకడి ( ఎర్ర రుమాలు )కట్టడం జరిగినది. ఈ సందర్భంగా తండా పెద్దమనిషి నా యొక్క ఎన్నుకోబడిన రామావత్ రామారావు మాట్లాడుతూ తండా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి యొక్క సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని మరియు బంజారా జాతి సంస్కృతి నీ కాపాడుకుంటూ సాంప్రదాయ సంస్కృతి పండుగలను జరిపించే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తండా పెద్దమనుషులు బాబూజీలు మరియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్ బిచ్య నాయక్, మాజీ సర్పంచ్ శ్రీరామ్ నాయక్, లోక్య నాయక్, తదితరులు పాల్గొన్నారు

# ఆహారాన్ని వృధా చేయకండి

**పది రూపాయలు పెట్టి పానీపూరీ కొనుక్కొని తింటే, ప్లేట్‌లోని నీళ్ళను కూడా వదలకుండా తాగుతాము....!**

**పది రూపాయల ఐస్క్రీం కొంటే చివరికి మూతకు వున్నది కూడా నాకుతాము**

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 11 : పది రూపాయలు పెట్టి పానీపూరీ కొనుక్కొని తింటే, ప్లేట్‌లోని నీళ్ళను కూడా వదలకుండా తాగుతాము అలాంటిది మనము పెళ్ళి విందుకు, జన్మదిన వేడుకలకు ఇతర వేడుకలకు వెళ్ళిన తర్వాత, అక్కడ ఆహారాన్ని ఎందుకు వృధా చేస్తారు....? దాని వల్ల మన హెూదా ఏమైనా పెరుగుతుందా....? ఒక్కొక్క ధాన్యపు గింజ ఆహారం గా మారడానికి, అది మన కడుపుకి అన్నం గా రావడానికి రైతుల శ్రమ, డబ్బు, కూలీల చెమటచుక్కలు ఉన్నాయనేది మనం మరువకూడదు. మన కుటుంబాలలోనే మన తండ్రి, తల్లి తమ జీవితమంతా ఈ ఆహారం కోసం కష్టపడి ఉండవచ్చునుకదా...! ప్రపంచంలో అన్నిటి కంటే పెద్ద బాధ "ఆకలి" ప్రతి సంవత్సరం కోట్లాదిమంది ఆహారం లేక ఆకలి చావులకు గురి అవుతున్నారు. ఆకలిని తీర్చుకో, కానీ ఆహారం వృధా చేసి, ఇతర ప్రాణుల నోటి ముద్దను, దూరం చేయకండి. ఇంట్లో అయినా, బయట అయినా,



ఆహారాన్ని వృధా చేయడం మహా పాపం. దయచేసి ఆహారాన్ని వృధా చేయకండి. మీ గుడుగుట్ల శ్రవణ్ కుమార్ నేటి ఫోకస్ న్యూస్ రిపోర్ట్ మిర్యాలగూడ.

# రంజాన్ మాసం మొదలైంది



హలీం రుచుల వైపు ప్రజలు




ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ మార్చి 11: ముస్లింలు ప్రతి ఏటా రంజాన్ మాసంలో నెల రోజులపాటు కఠోర దీక్ష తో ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉపవాసాలు ఉండడం జరుగుతుంది. రంజాన్ మాసం సందర్భంగా ఒక్కపొద్దు ఉన్నవారు పచ్చి మంచినీళ్లు కూడా ముట్టకుండా అల్లా కృపలో ఉండడం జరుగుతుంది. రంజాన్ మాసం మొదలైందంటే జిల్లా వ్యాప్తంగా ప్రధాన పట్టణాలలో చికెన్, మటన్ తో చేసిన రుచికరమైన హలీం కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. రుచికరమైన హలీం తినడానికి ప్రతి ఒక్కరూ మక్కువ చూపించడం జరుగుతుంది. ఒకప్పుడు హలీం అంటే తెలియని వారు ఉండేవారు. హలీం హైదరాబాద్ భాగ్యనగరంలోని ఉండేది. ప్రస్తుతం రంజాన్ మాసం మొదలైందంటే ప్రధాన పట్టణాలతోపాటు మండల కేంద్రాలలో అలీమ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. రద్దీగా ఉన్న ప్రదేశాలలో సలీం సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. హలీమ్ రుచులకు ప్రతి ఒక్కరు ఫిదా అవుతూ ఆరాగిస్తున్నారు.

# శ్రీ వేంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృతి కళాశాల 96వ హార్షికోత్సవ వేడుకలు



## తిరుమల తిరుపతి దేవస్థానం, అను హిందనసంస్థ శాస్త్రవేత్తలు, మేధావులు హాజరయ్యారు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 96వ వార్షికోత్సవాలు బోయినపల్లి లోని శ్రీ వేంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృతి కళాశాల మరియు ప్రాచోన్నత పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం సాయంత్రం కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ సురేందర్, ప్రముఖ వక్తలు నందూరి విద్యారణ్య స్వామి, అను విందన సంస్థ శాస్త్రవేత్త, ఫణేంద్ర, హెడ్మాస్టర్ కిషన్, ఏఈఓ నందిని, తదితరులు పాల్గొని సంస్కృతి కళాశాల వైభవాన్ని కొనసాగిన తీరును దశలవారీగా ఎదుగుతున్న కళాశాల ప్రాచుర్యాన్ని వక్తలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశంలో సంస్కృతి సాంప్రదాయాలను పురాతన పద్ధతులను సంస్కృతి భాష వేదాలు వాటి ప్రాచుర్యాన్ని విశిష్టతను ఈ కళాశాల ద్వారా ప్రాముఖ్యతను పెంపొందిస్తూ, విద్యార్థులు ఎంతో ఉన్నత దశకు చేరుకున్నారని వారు వివరించారు. ఈ కళాశాలలోనే చదువుకొని అక్కడే విద్య అభ్యసించిన ప్రిన్సిపాల్ గా అధికారులు కూడా రావటం విద్యారణ్య లాంటి వారికే చెందిందని, అక్కడ ప్రముఖ వక్తలు పేర్కొన్నారు. భారత్ డైనమిక్ లాంటి అను శాస్త్ర సంస్థల్లో పనింద్ర పనిచేసే రష్యా లాంటి దేశంలో కూడా, ఈ కళాశాల నుండి విద్యార్థిగా ఎదిగి ఎంతో కళాశాల విశిష్టతను పెంపొందించారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రశంస పత్రాలను వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు అందజేశారు. క్రీడలలోనూ విద్యలోనూ గెలుపొంది ప్రతిభ కనబరిచిన వారికి ముఖ్య అతిథులుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# రేషన్ బియ్యం అమ్ముకుంటున్నారా

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 11 :** ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అమ్మే ఫోర్టి ఫైడ్ బియ్యంలో ఎన్నో పోషకాలు ఉన్నాయని నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ న్యూట్రిషన్ వెల్లడించింది. ఇందులో జింక్ విటమిన్ ఏ, బి6, థయమిన్, రైబోఫ్లావిన్, నియసిస్ వంటి పోషకాలు కలపడం వల్ల మహిళల్లో రక్తహీనత ఉండదని పిల్లల్లో రోగానిరోధక శక్తి పెరుగుతుందని తెలిపింది. ఈ బియ్యం వండుకోకుండు కే.జీ రూ,10 కోసం అమ్ముకుంటే ఆరోగ్యపరంగా నష్టపోతారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ం



# రైస్ మిల్లులో ఘోర ప్రమాదం



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 11 :** మిర్యాలగూడ మండల పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామ శివారులో గల భరణి రైస్ మిల్లులో ప్రమాదం జరిగింది. ధాన్యం స్టోరేజ్ గోదాం గోడ కులి ఇద్దరు బీహార్ కూలీలు మృతి చెందారు. మృతులు గంగ ప్రసాద్ వయస్సు 45సం,, రఘువీర్ వయస్సు 30సం,, గా గుర్తించారు రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనపై ఇంకా వివరాలు తెలియసింది ఉంది.

# ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డిని గెలిపించుకుందాం

## రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) మహబూబ్నగర్ :** ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డిని గెలిపించుకుందామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్నగర్ లో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిన్నారెడ్డితో పాటు ఆయన కుమారుడు ఏఐసీసీ రాష్ట్ర వైద్య విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి హాజరయ్యారు. అనంతరం చిన్నారెడ్డి మాట్లాడుతూ



గత శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని విజయాన్ని అందించారని అదే ఒరవడితో ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు రాబోయే పార్లమెంటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఈ ట్రెండు కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నాగేంద్ర



ప్రసాద్ నాయకులు గంజాయి రమేష్ విజయ వర్ధన్ రెడ్డి సువర్ణ విజయ్ కుమార్ వెంకట్ రాములు యాదవ్ మహేష్ కుమార్ రెడ్డి దేవన్న యాదవ్ కృష్ణ యాదవ్ అజీమ్ యాదయ్య గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# న్యూ బాలాజీ జూవెల్లరీ షాపును ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## స్థానిక కార్పొరేటర్ బనాల గీత ప్రవీణ్ ముదిరాజ్



**నీటి ఫోకస్ న్యూస్, చిలుకానగర్:** చిలుక నగర్ డివిజన్ పరిధిలో ఆదర్శ్ నగర్ లోని మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ జ్యువెలరీ షాప్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి షాప్ ను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని దినదినం షాప్ అభివృద్ధి చెందాలని శ్రీ బాలాజీ జ్యువెలరీ షాప్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో షాపు నిర్వాహకులతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నాచారం డివిజన్ లో 1 కోటి 14 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

**నేటి ఫోకస్ న్యూస్,నాచారం:** నాచారం డివిజన్ పరిధిలో కోటి 14 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందినాచారం విలేజ్ లో ఇదివరకే కొత్తగా నిర్మించిన వార్డు కార్యాలయం పై రెండు అదనపు అంతస్తుల నిర్మాణానికి 54 లక్షల రూపాయలు మరియు నాచారం ఓల్డ్ విలేజ్ లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు 50 లక్షల రూపాయలు అలాగే రాఘవేంద్ర నగర్ లోని భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 10 లక్షల రూపాయల పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సంతోష్, డీజీఎం సతీష్, కాప్రా సర్కిల్ %జు జు% హరిలాల్,%ణజు% రూప, నాచారం బిఆర్ఎస్ పార్టీ



అధ్యక్షులు మేకల ముత్యం రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు, విటల్ యాదవ్, మరియు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో బిజెపి ఎన్నికల ప్రచార జోరు

## శ్రీ గణేష్ నాయకత్వంలో బైక్ ర్యాలీ

## జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** మల్కాజ్గిరి పార్లమెంట్ బరిలో ఈటల రాజేందర్‌కు, ఆపోజిట్‌గా పోటీ చేయడానికి అభ్యర్థులు ముందుకు రావడంలేదని, మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. శ్రీ గణేష్ నాయకత్వంలో కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఇంపీరియల్ గార్డెన్ నుంచి బొల్లారం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని, ఈటెల రాజేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... మల్కాజ్గిరి పార్లమెంట్లో బిజెపి పార్టీ ఈసారి ఘనవిజయం సాధిస్తుందని, మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బానుక మల్లికార్జున్, పిట్ల నాగేష్, నాగినేని సరిత, విజయ్, ఆనంద్, సతీష్, నర్సింగ్ రావు, శంకర్, కిరణ్, బిజెపి నాయకులు





మరియు యువమోర్చా నాయకులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.